


ఎయిడ్స్ వ్యాధిని గురించి హెచ్చరించే పుస్తకాలు



పట్టుబడ్డాడో...

ల దగ్గరకు వెళ్ళే విటులు ఖచ్చితంగా 'కండోమ్స్' ధరించాలనీ, అలా కానట్లయితే 10 సంవత్సరాలు జైలు శిక్ష, 1,00,000 బాత్‌లు జరిమానా విధింపబడతారనీ థాయ్‌లాండ్ ప్రభుత్వం ప్రకటించింది.

చిన్న పిల్లలు, కాలేజీ అమ్మాయిలు కాస్త అదనపు డబ్బు కోసం అప్పుడప్పుడు వేశ్యలుగా మారుతున్నారు. వీరి వద్దకు వెళ్ళే విటుల్లో కొందరు హెచ్.ఐ.వి. పాజిటివ్ (ఎయిడ్స్ వ్యాధి)కి లోనైనవారున్నారు. ఫలితంగా ఎయిడ్స్ వ్యాధికి వేశ్యలు బలవుతున్నారు.

'సెక్స్‌ని అనుభవించకుండా బలవంతంగా జనాన్ని మనం ఆపలేము. అయితే ఎయిడ్స్ వంటి భయంకరమైన వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా మాత్రం ప్రయత్నిస్తే చెయ్యగలము' అని నిర్ణయించుకున్నది ప్రభుత్వం.

'బీరు' దొరికినంత చవకగా సెక్స్ లభిస్తుంటే సమాజం ఎందుకు మారుతుంది?—

— ఫలితంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య 1992 నాటికి బాగా పెరిగింది. ముందు ముందు మర్కింత పెరిగేట్టుగా కనిపిస్తోంది.

థాయ్‌లాండ్‌కి వచ్చే టూరిస్టుల సంఖ్య కూడా బాగా తగ్గుతోంది.

2000 సంవత్సరం నాటికి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య థాయ్‌లాండ్‌లో 3.4 మిలియన్లుగా అంచనా వేయబడ్డది.

—కిశోర్.జె

# ఈ కాలం పిల్లలు

సాయంత్రం నాలుగు గంటలవుతోంది. 'సుబేదారి' బస్‌స్టాప్ రకరాకల మనుషులతో కిటకిటలాడుతోంది. ఆ బస్‌స్టాప్‌కి దగ్గరగా లేడీస్ కాలేజీ ఉండటంవల్ల చాలా మంది అమ్మాయిలు గుంపులు, గుంపులుగా బస్ కోసం ఎదురుచూస్తూ నించున్నారు.

బస్‌స్టాప్ దగ్గరే రామయ్య కిళ్ళీకొట్టు ఉంది. సహజంగా కాలేజీ వాళ్ళు, అందులో ఇప్పుడిప్పుడే స్వేచ్ఛా విహంగాలైన వాళ్ళు అమ్మాయిలు కాబట్టి, వచ్చిపోయే వాళ్ళపైనా, ఇతర గ్రూపులపైనా, మేడమ్స్ పైనా చాలా రకాల కామెంట్స్ వేస్తూంటారు. ఆ విషయాలు వింటూ, నవ్వుకుంటూ తన సరదా తీర్చుకునేవాడు రామయ్య.

ఎక్కువగా కాలేజీ స్టూడెంట్స్‌తో చాలా రష్‌గా ఉండటంవల్ల బస్‌లు, ఆ బస్ స్టాప్‌కి రెండు గజాల ముందో రెండు గజాల వెనకనో ఒక నిమిషం ఆగి దిగేవాళ్ళు దిగాక వెళ్ళిపోయేవి. రేఖ, గీత, బిందులు రామయ్య కిళ్ళీ కొట్టుకు దగ్గర నీడ మంచిగా ఉండి చల్లగా ఉంటుంది గనక అక్కడ నిలబడి బస్‌లను చూస్తూ జోకులు వేసుకుంటున్నారు.

ఇంతలో రెండు కార్లు, ఒక జీపు ఖాళీగా వాళ్ళ ముందు నుండే వెళ్ళాయి. అందులో డ్రైవ్ చేసేవాళ్ళు ఓరగా వీళ్ళవంక చూస్తూ వెళ్ళారు.

"అలా దొంగ చాటుగా చూస్తూ వెళ్ళకపోతే పాపం! అమ్మాయిలు నిలబడ్డారని లిఫ్ట్ ఇవ్వచ్చుగా!" అంది రేఖ.

"ఆం! వాళ్ళకే కార్లున్నాయని పొగరేమోనే! లేకపోతే, అమ్మాయిలు కదా! ఎక్కడకెళ్ళాలండీ? లిఫ్ట్ కావాలా? అని అడగొచ్చుగా!" అంది గీత.

"నోటి ముత్యాలు ఎక్కడ రాలతాయోనని భయమో? ఏమో? అయినా లక్షల బస్సుండగా వేల కారు మనకెందుకే?" అంది బిందు.

ఇంతలో దూరం నుండి ఒక కారు వస్తూ కనబడింది. అది వీళ్ళ దగ్గర కొచ్చాక స్లో అయ్యింది. అందులో స్టీరింగ్ ముందు ముప్ఫై సంవత్సరాల ఒకతను కూర్చుని ఉన్నాడు.

"డూ యూ వాంట్ లిఫ్ట్?" అన్నాడు అతను.

తర్వాత "నో థాంక్స్"

కారు వెళ్ళిపోయింది.

"అమ్మో! చూసావానే! ఎంత చక్కగా ధైర్యంగా అడుగుతున్నాడో లిఫ్ట్ అంట లిఫ్ట్. ఏమైనా వేద్దామనే!" అంది బిందు.

"ఆ మరే మనపై చక్కగా బంగారు గొలుసులు కూడా ఉన్నాయిగా, తీసుకుని అమ్మేసుకుందామనేమో?" అంది రేఖ.

"లేకపోతే శాల్తీలనే అమ్మేద్దామనేమో? మనల్ని అంత తెలివితక్కువ దద్దమ్మలను కున్నాడేమో లిఫ్ట్ అనగానే కారు చూసి వస్తామనుకుని ఉంటాడు. కనీసం మనం అడక్కుండానే ఆపి, లిఫ్ట్ కావాలా! అన్నాడంటే మనల్ని ఫూల్స్ అనుకున్నాడో ఏమో?" అంది గీత.

"మొన్నకసారి ఏమయిందంటే ఇలాగే ఒకావిడను తీస్కెళ్ళి...." అంటూ చెబుతోంది బిందు.

వీరి సంభాషణ మొదట్నుంచి వింటున్న రామయ్య,

"అమ్మో! ఈ కాలం పిల్లలు" అంటూ ముక్కున వేలేసుకున్నాడు.

—నామని సుజనాదేవి